క్లుప్తంగా

క్రికెట్ కిట్ల పంపిణీ



క్రికెట్ కిట్లను అందజేస్తున్న శ్రీనివాసరావు

నాగార్జునసాగర్ : క్రికెట్‌లో యుతను ప్రోత్స హించేందుకు గాను నందికొండ యువతకు గురువారం పీఏఓ కార్యాలయం సూపరింటెండెంట్ మర్రిపూరి శ్రీనివాసరావు(ప్రెస్‌శ్రీను)క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ శ్రీనివాస్, విశ్రాంత పీఈటీ అనురాధ, కిరణ్‌కుమార్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మోహన్‌నాయక్, విక్రం పాల్గొన్నారు.

'శ్రీరామ కల్యాణ కానుక' అందజేత

వేములపల్లి : మండలంలోని రావులపెంట ఎంపీటీసీ నంద్యాల శ్రీరాంరెడ్డి చేపట్టిన నూతన సేవా కార్యక్రమమైన శ్రీరామ కల్యాణ కానుక ఎంతో విజయవంతంగా కొనసాగుతుంది. గురువారం రావులపెంట గ్రామానికి చెందిన పజ్జూరి శ్రీను కుటుంబానికి శ్రీరామ కల్యాణ కానుకను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మత, ధనిక, బేధం లేకుండా అందరూ ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొంతిరెడ్డి వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ తరి సైదులు, నందనబోయిన చంద్రయ్య, నాగిరెడ్డి, వార్డు మెంబర్లు చీమల వెంకన్న, తరికొప్పుల సైదులు, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కుత్తుల సైదులు, బీఆర్ఎస్ నాయకులు పిట్టల శ్రీను, వల్లపుదాసు అజయ్, నంద్యాల రఘు, రాము, సైదులు, జంగిలి ఎల్లయ్య, సైదులు తదితరులు ఉన్నారు.

పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి



మాట్లాడుతున్న వస్కుల మట్టయ్య

మిర్యాలగూడ అర్బన్ : ఎంసీపీఐయూ బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని ఆపార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వస్కుల మట్టయ్య అన్నారు. గురువారం మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన జిల్లా కార్యదర్శి వర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించి ప్రజల్లోకి వెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, వస్కుల గోపి, నాయకులు మోహన్, చంద్రకళ, కాశి తదితరులు పాల్గొన్నారు.

గడ్డివాము దగ్ధం



దగ్ధమవుతున్న గడ్డి వాము

మిర్యాలగూడ : మండలంలోని తడకమళ్ల గ్రామానికి చెందిన ఎలిజర్ల నర్సయ్యకు చెందిన గడ్డివాము గురువారం ప్రమాదవశాత్తు కాలిపోయింది. బాధితుడు నర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం గ్రామ శివారులో గల తన సొంత పొలంలో గడ్డివాము ఉంచగా గురువారం సాయంత్రం ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించడంతో 1000కట్టల గడ్డి పూర్తిగా దగ్ధమైంది. దీంతో తనకు రూ.1.50లక్షల నష్టం వాటిల్లిందని ప్రభుత్వం తనను ఆదుకోవాలని ఆయన కోరారు.

భూ కబ్జాపై పోలీసులకు ఫిర్యాదు

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని ఈదమ్మగుడి వద్ద ఖాళీ స్థలంలో ఉన్న సమాదులపై మట్టిపోసి కొందరు ఆక్రమిస్తుండగా వారిపై ఎంపీఓ లలిత గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హరిబాబు విలేకరులకు తెలిపారు.

ఆలయ అభివృద్ధికి విరాళం



కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న పిల్లి రామరాజుయాదవ్

నల్లగొండ రూరల్ : నల్లగొండ మండలంలోని కంచనపల్లి గ్రామ శివాలయ ధ్వజ స్తంభ పునర్నిర్మాణానికి ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ గురువారం లక్ష రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మల్లయ్య, మర్రి వెంకన్న, మారయ్య, అశోక్, విజయ్, శ్రీశైలం, పరమేష్, ఉపేందర్, శ్రీకాంత్, కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా!

- సాగర్‌లో నిత్యం పేకాట, బెట్టింగ్‌లు, గంజాయి విక్రయాలు
- ఒక్క రోజులోనే రూ.కోటి వరకు చేతులు మారుతున్న వైనం!
- వ్యసనాలకు బానిసలవుతున్న యువత, ఉద్యోగులు
- కొత్తగా వచ్చిన పోలీసులకు సవాలుగా మారిన సమస్యలు



నందికొండ మున్సిపాలిటీ వ్యూ

నాగార్జునసాగర్: ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్‌లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారినట్లు ఆరోపణలు వినపడుతున్నాయి. సాగర్‌తో పాటు కృష్ణాతీర ప్రాంతాల్లోని యువత, ఉద్యోగులు తాజాగా ఐపీఎల్ బెట్టింగ్‌లు పెడుతుండడంతో రోజుకు రూ.50లక్షల నుంచి రూ.కోటి వరకు చేతులు మారుతున్నట్లు వినికిడి. అంతేగాక గొలుసు కట్టు స్కీముల్లో పలువురిని చేర్పిస్తే రూ.లక్షలు సంపాదించొచ్చని ప్రచారాన్ని నమ్మి ఉద్యోగాలను పణంగా పెట్టిన వారు కొందరైతే ఆస్తులు తాకట్టు పెట్టి డబ్బులు కట్టి నిండా మునిగిన వారు సాగర్‌లో వందమందికి పైగానే ఉన్నట్టు సమాచారం. కొందరైతే ఏకంగా పలు ఆన్‌లైన్ యాప్‌ల్లో రూ.లక్షల్లో పెట్టుబడులు పెట్టి ఉద్యోగాలను వదిలి వెళ్లారు. ఈ సమస్యలన్నీ నూతనంగా వచ్చిన సీఐ, ఎస్ఐలకు కట్టడి సవాల్ మారనుంది. గతంలో విధులు నిర్వర్తించిన సీఐ రాజకీయ కారణాలతో బదిలీకాగా, గత ఎస్ఐ పీడీఎస్ బియ్యం, గుట్కా, గంజాయి తదితర నిషేధిత పదార్థాలు రాష్ట్రం అవతలికి చేర్చుతున్నాయనే ఆరోపణలతో బదిలీ అయినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

వీధికో పేకాట స్థావరం..

పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్‌లోని బసచేసే హోటళ్లు పేకాటకు అడ్డాగా మారాయని, ఇవిగాక వీధికో పేకాట అడ్డాలు ఏర్పడినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆట ఆడేందుకు తెలంగాణ రాష్ట్ర సరిహద్దు అయిన ఆంధ్రా ప్రాంతం నుంచి యువకులు రాకపోకలు కొనసాగిస్తున్నారనే ఆరోపణలున్నాయి. పేకాటే కాకుండా చిత్తుబొత్తు, బొమ్మాబొరుసు, పులిజూదం తదితర ఆటలు ఆడుతూ డబ్బులు పోగొట్టుకొని గొల్లుమంటున్నారు. ఈ ఆటల ద్వారా తల్లిదండ్రులు కొడుకుల మధ్య, భార్యాభర్తల మధ్య గొడవలు వచ్చి పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్న ఘటనలూ చోటుచేసుకుంటున్నాయి.

పెరిగిన గంజాయి విక్రయాలు

సాగర్‌లో గంజాయి విక్రయాలు పెరిగాయి. గతంలో పలుమార్లు దాడులు నిర్వహించి పట్టుకోని కేసులు నమోదు చేసి కోర్టుకు పంపిన వారు ఆ వ్యాపారాలు మానకుండా అదే వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. గతేడాది డిసెంబర్ 31రాత్రి విద్యార్థులు గంజాయి మత్తులో యువకుడిపై దాడిచేసి సీసాతో పొడిచిన ఘటన అందరికీ తెలిసిందే. ఇటీవలే ఒక ప్రభుత్వ విద్యాలయంలోని విద్యార్థులు గంజాయి సేవించి అధ్యాపకులకు పట్టుబడగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. పోలీసులు.. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులను పిలిపించి మందలించి వదిలిపెట్టినట్లు తెలిసింది. ఆంధ్రా సరిహద్దు నుంచి గుట్కాలు సాగర్‌కు చేరుతున్నట్లు సమాచారం. అలాగే ఇతర ప్రాంతాల నుంచి సాగర్‌కు పర్యాటకుల రూపంలో వచ్చి లాడ్జీలు తీసుకొని అందులో వ్యభిచారానికి పాల్పడుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఆన్‌లైన్‌లో లాడ్జీలను బుక్ చేసుకుంటుండడంతో వచ్చేది ఎవరైనేదీ కూడా ఎవరికీ తెలియట్లేదు. పర్యాటకులుగా వచ్చి ఫోన్‌ల ద్వారా కలుసుకొని ఇతర ప్రాంతాల్లోకి వెళ్లి పోతున్నారని సమాచారం. కొన్నిప్రాంతాల్లో గుట్టుచప్పుడు కాకుండా వ్యభిచారం జరుగుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.

అడ్డుకట్ట వేస్తాం..

కృష్ణాతీర ప్రాంతాల్లో జరిగే అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తాం. జూదం అనే మాట వినపడకుండా చేస్తాం. ఈ జిల్లాలో పనిచేసిన అనుభవం ఉంది. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారికైనా శిక్ష తప్పదు. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు అందరూ సహకరించాలి.

- బీసన్న, సీఐ, నాగార్జున సాగర్

15 నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు

మిర్యాలగూడ : జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఈనెల 15 నుంచి 17 వరకు మండల పరిధిలోని 15-36 ఏళ్ల వయస్సులోపు గల ఆయా గ్రామాల యువతీ, యువకులకు సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అథ్లెటిక్స్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలను స్త్రీ, పురుషులకు, అదే విధంగా ఫుట్‌బాల్ కేవలం పురుషులకు మాత్రమే నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈనెల 14లోపు ఆసక్తి గల వారు ఆయా గ్రామ పంచాయతీల్లో, స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

హాలియా : ఈనెల 15 నుంచి 17 వరకు మూడు రోజుల పాటు సీఎం కప్-2023 మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు అనుముల మండల ఎంపీడీఓ లక్ష్మి గురువారం తెలిపారు. మండల స్థాయి క్రీడా పోటీలను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హాలియాలో నిర్వహిస్తున్నామని, 15ఏళ్ల నుంచి 36ఏళ్ల లోపు యువతీ, యువకులు పాల్గొనవచ్చని తెలిపారు. యువతీ, యువకులకు వేర్వేరుగా అథ్లెటిక్స్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్‌బాల్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఈనెల 14లోపు ఎంపీడీఓ కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని, పూర్తి వివరాల కోసం పీడీ వెంకట్రామ్ రెడ్డి ఫోన్ నంబర్ 9440181112ను సంప్రదించాలని సూచించారు.

నిడమనూరు : ఈ నెల 15-17 తేదీల మధ్య (చీఫ్ మినిస్టర్) సీఎం కప్ 2023 మండల స్థాయిలో క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్ గురువారం తెలిపారు. 15-36ఏళ్ల మధ్య ఉన్న మండలంలోని యువతీ యువకులకు అథ్లెటిక్స్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీల్లో పాల్గొనే అవకాశం ఉన్నదని, ఫుట్‌బాల్ మాత్రం పురుషులకు మాత్రమేనని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 13వ తేదీలోగా పేర్లు ఎంపీడీఓ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని సూచించారు. నిడమనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గేమ్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

మాడుగులపల్లి : మండలంలోని పలు గ్రామాల్లో ఈ నెల 15నుంచి 17 వరకు మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ దండ జితేందర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 15 నుంచి 36 ఏళ్ల లోపు వయస్సున్న పురుషులు, మహిళలు పాల్గొనేందుకు అర్హులని పేర్కొన్నారు. అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖో ఖో పోటీల్లో ఆడేందుకు ఆసక్తిగల వారు ఈ నెల 14లోపు ఎంపీడీఓ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. క్రీడల్లో రాణించిన వారిని జిల్లాస్థాయికి ఎంపిక చేయనున్నట్లు వెల్లడించారు. క్రీడాపోటీలను విజయవంతం చేసేందుకు స్థానిక సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని కోరారు.

అడవిదేవులపల్లి : ఈనెల 15వ తేదీ నుంచి 17వ తేదీ వరకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడలు ప్రారంభించనున్నట్లు ఎంపీపీ బాలాజీనాయక్, జెడ్పీటీసీ సేవ్యానాయక్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సీఎం కప్ క్రీడలపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడు రోజుల పాటు నిర్వహించే కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలను మహిళలు, పురుషులకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రభుత్వం మొదటి, ద్వితీయ బహుమతులు అందించనుంది. 15ఏళ్ల నుంచి 36ఏళ్ల వయస్సు గల వారు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.

చందంపేట : ఈనెల 15 నుంచి 17 వరకు నిర్వహించే సీఎం కప్ అథ్లెటిక్స్ మండల స్థాయి క్రీడా పోటీలకు ఆసక్తి గల క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని నేరెడుగొమ్ము మండల ఎంపీడీఓ ఝాన్సీ లక్ష్మిబాయి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీఎం కప్ అథ్లెటిక్స్‌లో భాగంగా కబడ్డీ, వాలీబాల్, ఖోఖో విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు పేర్ల నమోదు కొరకు మోడల్ స్కూల్ పీఈటీ సెల్ నంబర్ 9704216525కు సంప్రదించాలని కోరారు.

మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలి



జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

దేవరకొండ : మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బహుజన వాది డాక్టర్ యేకుల రాజారావు అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలేకు మహాత్మా అని బిరుదు ఇచ్చిన రోజును పురస్కరించుకొని గురువారం ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడారు. మహాత్మా జ్యోతిరావు పూలే బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కంబాలపల్లి వెంకటయ్య, మాతంగి శ్రీను, ఎర్ర ఆంజనేయులు, కె.వెంకటయ్య, అంకూరి శివ తదితరులున్నారు.

'మన ఊరికి మన ఎమ్మెల్యే'ను విజయవంతం చేయాలి

మాడుగులపల్లి : 'మన ఊరికి మన ఎమ్మెల్యే' కార్యక్రమంలో భాగంగా మండలంలోని పుసలపాడు, గజలాపురం, అభంగాపురం గ్రామాల్లో నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ శుక్రవారం పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రతినిధి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల్లో ప్రజా సమస్యలు తెలుసుకొని యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మరోసారి బీఆర్ఎస్‌దే గెలుపు

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

దేవరకొండ : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చింతపల్లి మండలం చాకలిశేరిపల్లికి చెందిన వివిధ పార్టీలకు చెందిన పలువురు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి మాట్లాడారు. తెలంగాణలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై పలువురు బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, విద్యాసాగర్‌రావు, శ్రీశైలం, కొండల్, శ్రీను, యాదయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే సమాజంలో మంచి గుర్తింపు



క్రీడలను ప్రారంభిస్తున్న శంకర్ నాయక్

అడవిదేవులపల్లి : క్రీడల్లో రాణిస్తే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్ అన్నారు. గురువారం మండలంలోని జిలకరకుంటతండా గ్రామ పంచాయతీలో బంగారు మైసమ్మ తల్లి జాతర సందర్భంగా మండల స్థాయి క్రీడలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పకీరానాయక్, బాలునాయక్, మాజీ సర్పంచు బిచ్చునాయక్; స్థానికులు రవీందర్, లక్ష్మణుడు, మెతిలాల్, సైదానాయక్, తులసి నాయక్, సుక్యనాయక్, మాన్యనాయక్, హథిరామ్‌నాయక్, హరి, నాగానాయక్, జగదీష్ తదితరులున్నారు.

డిమాండ్లు నెరవేర్చాలని సీఎంకు పోస్టుకార్డులు



పెద్దవూరలో పోస్టుకార్డులను చూపుతున్న వీఓఏలు

పెద్దవూర : తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలో పోస్ట్ ఆఫీసులో వీఓఏలు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు పోస్టుకార్డులను పంపి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు చిలుముల దుర్గయ్య మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 25రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నార న్నారు. రూ.3900ల వేతనంతో కుటుంబాలను ఎలా పోషించాలని ప్రశ్నించారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, డ్రెస్ కోడ్ అమలు చేయాలని, అర్హులైన వారిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, సీసీలుగా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి పాతనబోయిన పద్మ, నాయకులు పాల్తీ శంకర్‌నాయక్, ధనలక్ష్మీ, సుశీల, సుజాత, సుహాసిని, చెన్ను రజిత, కళ్యాణి, హంజా, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దు



ధాన్యాన్ని పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

పెద్దవూర : కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని రైతులకు ఇబ్బందులకు గురి చేయకుండా పారదర్శకంగా కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా నాయకులు కత్తి శ్రీనివాస్‌రెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సీపీఎం ఆధ్వర్యంలో పరిశీలించి మాట్లాడారు. ఆరుగాలం శ్రమించి అధిక పెట్టుబడులు పెట్టి సాగు చేసి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు. అకాల వర్షాలతో రైతులకు కంటిమీద కునుకు లేకుండా ఉంటున్నారన్నారు. మిల్లర్లు క్వింటాకు 5 నుంచి 8 కిలోల వరకు తరుగు తీస్తున్నారని ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దోరెపల్లి మల్లయ్య, వినోద్‌నాయక్, బాలు, సైదా, గని తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కరుణాకర్ రావు

గుర్రంపోడు : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వెల్గపూరి కరుణాకర్ రావు అన్నారు. గురువారం మండలంలోని బొల్లారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నాణ్యమైన సరుకును తీసుకువచ్చి గరిష్ట మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఆవుల వెంకన్న యాదవ్, బీఆర్ఎస్ నాయకులు వెల్గపూరి రాంబాబు, సర్వర్, జంగాల చిన్న చంద్రయ్య, మోహన్‌బాబు, జయరాజు, శంకర్, కామెల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజస్తంభం ఊరేగింపు



ఊరేగింపులో పాల్గొన్న శివభక్తులు

త్రిపురారం : మండల కేంద్రంలో సాగర్ రోడ్డులో శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారు నూతన పునఃధ్వజ, విగ్రహ, యంత్ర ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు హోమం కార్యక్రమం భక్తులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతర ధ్వజస్తంభాన్ని గ్రామంలో శివ భక్తులు అంగరంగా వైభవంగా ఊరేగింపు చేశారు. అనంతరం త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాసరెడ్డి దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివభక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

'పది' ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థిని



అలేఖ్య (9.7 జీపీఏ)

నిడమనూరు : నిడమనూరు ఆదర్శ పాఠశాల విద్యార్థిని కట్టెబోయిన అలేఖ్య పరీక్షలకు ముందు ఎన్నో ఇబ్బందులకు గురైంది. బుధవారం ప్రకటించిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 9.7 జీపీఏ సాధించింది. గుర్రంపోడు మండలం కొత్తలాపురానికి చెందిన కట్టెబోయిన వెంకటయ్య, లక్ష్మమ్మ దంపతులకు ఏకైక కూతురు అలేఖ్య. తల్లికి అనారోగ్యం అని తెలియడంతో తండ్రి చాలా ఏళ్ల కిందటే వదిలి వెళ్లాడు. దీంతో తల్లి లక్ష్మమ్మ కూతురు అలేఖ్యను తీసుకుని తల్లిగారి ఊరు పెద్దవూర మండలంలోని ముసలమ్మ చెట్టుకు వచ్చి స్థిరపడింది. అలేఖ్య ఆరో తరగతి నుంచే నిడమనూరులోని వసతి గృహంలో ఉంటూ ఆదర్శ పాఠశాలలో చేరింది. అలేఖ్య తల్లి లక్ష్మమ్మ కూడా తీవ్ర అనారోగ్యంతో ఫిబ్రవరి 11న హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో మృతిచెందింది. ఈ పరిస్థితుల్లో ఏప్రిల్‌లో నిర్వహించిన పదో తరగతి పరీక్షలు రాసి 9.7 జీపీఏ సాధించింది. అలేఖ్య పరిస్థితి తెలుసుకున్న ఆదర్శ పాఠశాల అధ్యాపకులు ఆర్థికంగా కొంత సహాయ సహకారాలు అందించారు. పదో తరగతి తర్వాత కూడా అలేఖ్య కూడా చదువుకు అవసరమైన సహకారం అందించడానికి అధ్యాపకులు ఆలోచన చేస్తున్నారు. ప్రస్తుతం అలేఖ్య హైదరాబాద్‌లో వస్త్ర దుకాణంలో పని చేస్తుంది. బైపీసీలో చేరి, నర్సింగ్ చేయాలని లక్ష్యమని తెలిపింది.

జేపీఎస్‌లను రెగ్యులరైజ్ చేయాలి



దేవరకొండ : సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న బాలునాయక్



మిర్యాలగూడలో నిరసన తెలుపుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

దేవరకొండ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ డిమాండ్ చేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం దేవరకొండ ఆర్డీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ, ఏఐటీయూసీ నాయకులు వేర్వేరుగా తమ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా బాలునాయక్ మాట్లాడారు. గత 14 రోజులుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రొబేషన్ కాలాన్ని పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేస్తూ ప్రభుత్వం జీఓ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నూనె రామస్వామి, ఎంఏ.సిరాజ్‌ఖాన్, జాలె నర్సింహారెడ్డి, దూదిపాల వేణుధర్‌రెడ్డి, ముక్కమల వెంకటయ్య పాల్గొన్నారు.

మిర్యాలగూడ : తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ జేపీఎస్‌లు స్థానిక రాజీవ్‌చౌక్ వద్ద గురువారం మానవహారం చేపట్టి తమ నిరసనను వ్యక్తం చేశారు. వీరి నిరసనకు బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.రాజు మద్దతు పలికి మాట్లాడారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ నియామకాలు ఉండబోవని సీఎం కేసీఆర్ చెప్పారని అన్నారు. ఏ ఉద్యోగానికైనా ప్రొబేషనరీ పిరియడ్ రెండేళ్లు ఉంటుందని కాని జేపీఎస్, ఓపీఎస్‌లకు నాలుగేళ్ల అయిన రెగ్యులరైజ్ చేయకపోవడం దారుణమన్నారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న జేపీఎస్‌ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల జేపీఎస్‌లు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాల ఏర్పాటు

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని చౌరస్తా నుండి నల్లగొండ రోడ్డులో ఉన్న గౌరికుంటతండా వరకు రూ.3.55కోట్లతో చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా విద్యుత్ స్తంభాల ఏర్పాటు ప్రక్రియ ముమ్మరంగా సాగుతుంది. రోడ్డు విస్తరణలో భాగంగా నూతన విద్యుత్ లైన్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టర్ వెంకట్‌రెడ్డి తెలిపారు. విద్యుత్ లేన్ పూర్తయిన వెంటనే రోడ్డు విస్తరణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇదిలా ఉంటే ఈ రోడ్డు నిర్మాణాన్ని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ గతేడాది సెప్టెంబర్‌లో శంకుస్థాపన చేయగా మునుగోడు ఎన్నికల కారణంతా తాత్కాలికంగా నిలిపివేశారు. కాగా అధికారులు ఎస్టిమేషన్ ఆలస్యంగా చేయడంతో విస్తరణ పనులు కూడా ఆలస్యంగా జరిగాయి. ఎస్టిమేషన్ పూర్తయిన తర్వాత నూతన విద్యుత్ లైన్‌ను ఏర్పాటు చేయడంతో రోడ్డు విస్తరణ పనులు కొనసాగించనున్నట్లు కాంట్రాక్టర తేర భాస్కర్‌రెడ్డి తెలిపారు.



విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్న కాంట్రాక్టర్

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ : పట్టణంలో జరుగుతున్న రోడ్ల వెడల్పు పనుల కారణంగా శుక్రవారం పలు కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ జిల్లా అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు కోర్టు ఏరియా, సుభాష్‌సెంటర్, మున్సిపాలిటీ కార్యాలయం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాల్సిందిగా కోరారు.

మిర్యాలగూడలో గాలి దుమారం

మిర్యాలగూడ: మిర్యాలగూడలో భారీగా వచ్చిన గాలి దుమారంతో పలు గ్రామాల్లో ఇళ్ల పైకప్పులు ఎగిరిపోగా చెట్లు విరిగిపోయాయి. మిర్యాలగూడ మండలం అవంతీపురం గ్రామానికి చెందిన చెదుర్ల అలివేలుసాగర్ ఇంటి పైకప్పు పూర్తిగా లేచిపోయి రూ.50వేల వరకు ఆస్తి నష్టం వాటిల్లింది. గాలి దుమారానికి ఇంటి పైకప్పులు ఎగిరిపోతుండడంతో భయభ్రాంతులకు గురై ఇంటి నుంచి బయటకు పరుగులు తీశారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారు కోరారు.



అవంతీపురంలో గాలి దుమారానికి లేచిపోయిన ఇంటి పైకప్పు రేకులు

కరాటే అకాడమీ ప్రారంభం

నల్లగొండ టౌన్ : పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన కరాటే అండ్ జిమ్నాస్టిక్స్ అకాడమీని గురువారం ట్రైనీఐపీఎస్ శేషాద్రి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా షాటోకాన్ ఆధ్వర్యంలో అకాడమీ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అకాడమీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జునరెడ్డి, వెంకట్‌రెడ్డి, జాన్, సుదర్శన్, నర్సింహాచారి, నగేష్, నిఖిల్, సాగర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



అకాడమీ సిబ్బంది, విద్యార్థులతో ట్రైనీ ఐపీఎస్